క్లుప్తంగా

ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ



పెర్కిట్: మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి అశోక్ బుధవారం తనిఖీ చేశారు. ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. వ్యాక్సిన్లు అందుబాటులో ఎన్ని ఉన్నాయి.. ఎలా నిలువ చేస్తున్నారనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్మూర్ సబ్ యూనిట్ అధికారి సాయి, ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, శ్యామల, ఆశాకార్యకర్తలు సుభద్ర, శిరీష, అరుణ, రమ ఉన్నారు.

'అవినీతికి కేరాఫ్ అడ్రస్ కవిత'



వర్ని: అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ నాయకులను, ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వర్ని మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాన్సువాడ పర్యటనలో ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలపై ఖండించారు. మరోసారి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో నాయకులు మాసాని శ్రీనివాసరెడ్డి, కిశోర్ యాదవ్, కొత్త బాలకృష్ణ, హర్షవర్ధన్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై అవగాహన



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ రైతు భరోసాపై జీపీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు మండల ప్రత్యేకాధికారిణి స్రవంతి బుధవారం అవగాహన కల్పించారు. భూమి లేని రైతు కూలీలను గుర్తించాలన్నారు. గతేడాది ఉపాధి హామీ పనులకు కనీసం 20 రోజులు హాజరై ఉండాలన్నారు. జాబ్‌కార్డు తప్పని సరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో ఆనంద్ నరేశ్, ఎంపీవో గోస్‌మొయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

'పసుపు బోర్డు రైతులకు వరం'



డొంకేశ్వర్: జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు రైతులకు వరం లాంటిదని బీజేపీ మండల సీనియర్ నాయకుడు, రైతు సుంచునూరి గంగాధర్ అన్నారు. బీజేపీ మాట తప్పే ప్రభుత్వం కాదని మరోసారి రుజువైందని, ఎంపీ అర్వింద్ మోదీతో మాట్లాడి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు కలను సాకారం చేసినందుకు రైతుల తరఫున ప్రధాని మోదీకి, కేంద్ర మంత్రి పియుష్ గోయల్, ఎంపీ అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికులకు సన్మానం



పెర్కిట్: మామిడిపల్లిలో బుధవారం అఖిల భారత సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. అలాగే వారికి చలిని తట్టుకోవడానికి దుప్పట్లతో పాటు నూతన క్యాలెండర్లను అందజేశారు. శ్యాం ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైనిక దినోత్సవం



పెర్కిట్: గోవింద్‌పేట్‌లోని రాక్ చర్చిలో బుధవారం జాతీయ సైనిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పాస్టర్ పాల్ జాషువా మాట్లాడుతూ.. దేశ పౌరులు దేశ సేవలో సైనికుల వల్లే ఉండాలని సూచించారు. అనంతరం సైనికుల క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక పాస్టర్ అశోక్ దైవచిత్తం, పాస్టర్లు రెవరెండ్ నోవా, డేవిడ్, వినయ సాగర్, దినకర్, జీవరత్నం, దార్ల గంగారాం, అనంతరావు, గంగాధర్, ప్రనూష, నేహపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- గాలిపటాలతో యువత సందడి



ఆర్మూర్‌లో గాలిపటాలను ఎగురవేస్తూ..



నందిపేటలో..



వేల్పూర్: పచ్చలనడ్కుడలో చిన్నారులకు గాలిపటాలు అందిస్తున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్: సంక్రాంతి సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ప్రజలు మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలను సంతోషంగా జరుపుకొన్నారు. సంక్రాంతి నోములు చేపట్టారు. కొత్త పంటలతో రైతుల ఇళ్లలో సిరులు నిండాలని పూజలు నిర్వహించారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా గాలిపటాలను ఎగురవేశారు. మహిళలు రంగురంగుల ముగ్గులను తమ ఇంటి ఎదుట అందంగా వేశారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కోడిపందాలకు పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేయడంతో ఉమ్మడి వర్ని మండలం నుంచి సుమారు 500 మంది పందెం కాసే వారు ఆంధ్ర ప్రాంతాలకు తరలివెళ్లారు. వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి 200 మంది పిల్లలకు గాలిపటాలు వితరణ చేశారు. బోధన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బోధన్, కోటగిరి, పొతంగల్, సాలూర, రెంజల్ మండలాలతో పాటు కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గ పరిధిలో మద్నూర్, బిచ్కుంద మండలాల్లో మకర సంక్రాంతి ఉత్సవాలను రైతులు పంట చేలల్లో జరుపుకొన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో సత్సంగం పండిట్ హరిదాస్ ఆర్య సంక్రాంతి గురించి వివరించారు.



వర్నిలో..



పొతంగల్ మండలంలో..



బాల్కొండ: బోదేపల్లిలో..



కోటగిరి మండల కేంద్రంలో..



శక్కర్‌నగర్ కాలనీలో..



ఆర్మూర్‌లో..



మోర్తాడ్‌లో సంక్రాంతి గురించి బోధిస్తున్న హరిదాస్ ఆర్య



పడగల్‌లో గాలిపటాలతో చిన్నారులు





సాలూర శివారులోని పొలంలో పూజలు నిర్వహించి భోజనం చేస్తున్న రైతు కుటుంబాలు

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

- పసుపుబోర్డు ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన రైతులు



మాక్లూర్ మండల కేంద్రంలో..

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు రైతులు, బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో రైతులు, బీజేపీ నాయకులు ప్రధాని మోదీ, ఎంపీ అర్వింద్ చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఎంపీ అర్వింద్ కృషి ఫలితంగానే పసుపు బోర్డు వచ్చిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. అంతేకాకుండా పసుపు బోర్డు చైర్మన్‌గా జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు పల్లె గంగారెడ్డిని నియమించడంపై సంతోషం వ్యక్తం చేశారు. రైతులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



నందిపేటలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు, బీజేపీ నాయకులు



మోర్తాడ్‌లో..



డొంకేశ్వర్: మారంపల్లిలో..

ఆర్థికసాయం అందజేత





వేల్పూర్: మండల కేంద్రానికి చెందిన చేయూత ఫౌండేషన్ సభ్యులు ముప్కాల్ మండల కేంద్రంలో పక్షవాతానికి గురైన దోర సంతోష్‌కు చికిత్స కోసం బుధవారం రూ. 25 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్‌గౌడ్, మల్లికార్జున్, దినేశ్, సురేశ్, హితీశ్, రాకేశ్, పురుషోత్తం, రాజేశ్, మహేశ్, గజేందర్ పాల్గొన్నారు.

కోనసముందర్‌లో..

కమ్మర్‌పల్లి: కోనసముందర్ గ్రామానికి చెందిన మాదస్తు నర్సయ్య ఉపాధి నిమిత్తం వెళ్లి ఇటీవల అనారోగ్యంతో అక్కడే మృతి చెందాడు. అక్కడ దర్వేజ్ కంపెనీలో పని చేస్తున్న నర్సయ్య మిత్రులు కలిసి రూ. 74 వేలు జమ చేశారు. బుధవారం నర్సయ్య కుటుంబ సభ్యులకు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఎక్కల్‌దేవ్ లక్ష్మీనర్సయ్య, కల్ల సతీశ్, ధనుష్, అన్వేష్, బాపురెడ్డి, హన్మలు, శ్రీకాంత్, సురేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంబం(ఆర్)లో..

రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్)లో బీజేపీ కార్యకర్త కుర్లెపు గంగాధర్ కుమారుడు ప్రణవ్‌కు సైనిక్ స్కూల్ శిక్షణ ఫీజు కోసం పార్టీ నియోజకవర్గ నాయకుడు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ రూ. ఐదు వేల ఆర్థికసాయం అందజేశారు. నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు..

రుద్రూర్: అంబం(ఆర్)గ్రామంలో మంగళవారం మృతి చెందిన కుర్మ పార్వతి అంత్యక్రియలకు హెల్పింగ్ హ్యాండ్స్ మిత్ర బృందం సభ్యులు రూ.ఐదు వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు

బాల్కొండ/ నవీపేట: బాల్కొండ, నవీపేట మండల కేంద్రాల్లో అయ్యప్ప స్వామి ఆలయంలో మకర సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆభరణాలను మంగళహారతులతో ఊరేగించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన వారు సంక్రాంతి రోజున మాల విరమణ చేపట్టారు. నవీపేటలో అయ్యప్ప ఆలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

రుద్రూర్: మండలంలోని రాయకూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీటీసీ అనిల్ పటేల్ రూ. 14వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో బి గంగారాం, సీహెచ్ గంగారాం, కాంతపు సాయిలు, శంకర్, వీరయ్య, రాధా సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయ ఉత్సవాలు

నవీపేట: మండలంలోని యంచలోని శ్రీ ఓం జగద్గాత్రి ఆలయంలో ఈనెల 16 నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 2 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు.

ఘనంగా గోదారంగనాథుల కల్యాణం



బాల్కొండ: ముప్కాల్ మండలం వెంచిర్యాల్‌లో ఉన్న బంగారు వేంకటేశ్వరుని ఆలయంలో మంగళవారం గోదారంగనాథుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేపట్టారు.

ముగ్గుల పోటీలు



ఇస్సాపల్లిలో విజేతలకు బహుమతులను అందజేస్తున్న న్యాయమూర్తులు

పెర్కిట్/ బాల్కొండ/ కమ్మర్‌పల్లి/ ఆర్మూర్‌టౌన్: సంక్రాంతిని పురస్కరించుకొని పలు చోట్ల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లిలో ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ సీఏ ఈరవతి రాజశేఖర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్మూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సరళరాణి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. బాల్కొండ మండల కేంద్రంలో, మెండోరా మండలం బుస్సాపూర్‌లో విశ్వహిందూ పరిషత్ అనుబంధ సంస్థ దుర్గా వాహిణి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆర్మూర్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఇందూర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య బహుమతులు అందజేశారు.



బుస్సాపూర్‌లో..



ఆర్మూర్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



కమ్మర్‌పల్లిలో..

రోడ్డు భద్రత అందరి బాధ్యత

- రోడ్డు రవాణ శాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్‌రావు



మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రావు

ఆర్మూర్‌టౌన్: రోడ్డు భద్రత అనేది అందరి సామాజిక బాధ్యత అని రోడ్డు రవాణ శాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్‌రావు అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో బుధవారం ఎంవీఐ కార్యాలయ ఆవరణలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యాక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో గతేడాది 26వేల ప్రమాదాలు జరిగితే అందులో 7 వేల మంది మృతి చెందారని అన్నారు. ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెల రోజుల పాటు రోడ్డు భద్రతా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. అనంతరం అవగాహన సదస్సుకు వచ్చిన వారితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీటీసీవో ఉమామహేశ్వర్‌రావు, డాక్టర్ మధుశేఖర్, ఎంవీఐ వివేకానంద రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రాముపై చర్యలు తీసుకోవాలి

మాక్లూర్: ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డిపై దొంగచాటుగా వాల్‌పోస్టర్లు వేస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్న నందిపేట మండల జోర్పూర్‌కు చెందిన రాము, విజయ్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం బీజేవైఎం మండల అధ్యక్షుడు రాథోడ్ రాజశేఖర్, నాయకులు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. నాయకులు డి రమేశ్‌నాయక్, మదారి రాజేశ్వర్, రవి యాదవ్, బి సురేశ్, ప్రభాకర్, సతీశ్, శివలాల్, ప్రసాద్ ఉన్నారు.

వడ్డేపల్లిలో కబడ్డీ పోటీలు



ఎడపల్లి: మండలంలోని వడ్డేపల్లిలో 50 ఏళ్ల పైబడిన గ్రామస్తులు సరదాగా కబడ్డీ ఆడుతూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకొన్నారు. పోటీలకు ఎంతో మంది ఆసక్తి చూపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00
సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 3.30, 10.40
పుష్ప-2(తెలుగు)-6.35
పుష్ప-2(తెలుగు)-6.40
స్క్రీన్-2 – సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.00,1.05,4.10,7.15,10.20
స్క్రీన్-3– డాకు మహారాజు (తెలుగు)- 10.05, 1.15,4.25,7.35,10.45
స్క్రీన్-4 గేమ్ ఛేంజర్(తెలుగు)- 11.00, 2.30, 6.00
సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-9.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40,4.30,7.30, 10.20
స్క్రీన్-2 గేమ్‌ఛేంజర్(తెలుగు)-10.20, 1.20,4.30,7.30,10.30
స్క్రీన్-3 డాకుమహారాజు(తెలుగు)-11.00, 1.35,4.25, 7.20, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.00,1.05, 4.10,7.15,10.20
స్క్రీన్-2 డాకు మహారాజు (తెలుగు)- 10.10, 1.20, 4.30, 7.40, 10.50
స్క్రీన్-3 గేమ్ ఛేంజర్(తెలుగు)- 11.50, 3.20, 6.50,10.20
స్క్రీన్ -4 పుష్ప-02(తెలుగు)-10.25, 6.00, 10.05 –గేమ్ ఛేంజర్(తెలుగు)-2.30

లలితామహల్ గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్ గేమ్ ఛేంజర్(హిందీ)
విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,400	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	74,200	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

సంక్షిప్తం

నేటి నుంచి అధికార బృందాల పర్యటన

వేల్పూర్: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సాగు చేయని, సాగుకు పనికిరాని భూముల గుర్తింపునకు గ్రామ, మండల స్థాయి బృందాలు గురువారం నుంచి వేల్పూర్ మండలంలో పర్యటిస్తారని తహసీల్దార్ సంతోష్ బుధవారం పేర్కొన్నారు. 16న వేల్పూర్, అంక్సాపూర్, పచ్చలనడ్కుడ, 17న లక్కోర, వెంకటాపూర్, జాన్కంపేట్, 18న అమీనాపూర్, కుకునూర్, సాహేబ్‌పేట్, 19న మోతె, కోమన్‌పల్లి, కొత్తపల్లి, 20న రామన్నపేట్, పడగల్, పోచంపల్లి, వాడి, అక్లూర్ గ్రామాల్లో పర్యటిస్తారని వెల్లడించారు. రైతులు, గ్రామస్తులు, నాయకులు అందుబాటులో ఉండి అధికార బృందాలకు సహకరించాలని కోరారు.

మొక్కజొన్న పంట పరిశీలన



డొంకేశ్వర్: మండలంలోని దత్తాపూర్‌లో వివిధ పంటలను మండల వ్యవసాయాధికారి మధుసూదన్ బుధవారం పరిశీలించారు. మొక్కజొన్నకు కత్తెర పురుగు సోకుతుందని రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతో ఫీల్డ్ విజిట్‌కు వచ్చినట్లు తెలిపారు. కత్తెర పురుగును తొలి దశలోనే గుర్తించి నివారించాలని రైతులకు సూచించారు. ఆమె వెంట ఏఈవో మౌనిక, ప్రశాంత్ ఉన్నారు.

కల్తీమద్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

నందిపేట్: మండల కేంద్రంలో యథేచ్ఛగా కల్తీ మద్యం అమ్ముతున్న వారిపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని బుధవారం మద్యం దుకాణం ఎదుట స్థానికులు ఆందోళన చేపట్టారు. అంబేడ్కర్ చౌరస్తాలో ఉన్న ఓ మద్యం దుకాణంలో కొనుగోలు చేసిన మద్యం బాటిల్‌ను ఓపెన్ చేసే సరికి స్పిరిట్ వాసన వచ్చిందని ఆరోపించారు. కల్తీ మందు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బాగులు వర్ధంతి సభ

నందిపేట్: మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో బుధవారం బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేసి అమరుడైన బాగులు వర్ధంతి సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కె గంగాధర్, బైనచిన్న మల్లయ్య, రాజలింగం, దేవన్న, అనంతరావు, వంజరి గంగాధర్, ప్రభాకర్, విశ్వనాథ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నందిపేట్: మండలంలోని చౌడమ్మ కొండూర్ గ్రామానికి చెందిన సుమన్‌కు మంజూరైన రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, డీసీసీ డెలిగేట్ దేవిదాస్‌గౌడ్, నాయకులు మేతిరి గంగాసాయిలు, సంజీవ్, పోశెట్టి, దేవిదాస్, శ్రీనివాస్‌రావు, నారాయణ, కరీం తదితరులు పాల్గొన్నారు.